పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య
- ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

అయిజ, నవంబర్ 4 : మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు వెళ్తున్న మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఖండించారు. రాష్ట్రంలోని సమస్యలను గాలికి వదిలి సీఎం, మంత్రులు దేశ, విదేశాల్లో ఊరేగుతున్నారని విమర్శించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా మాజీ సర్పంచుల కుటుంబాలను ప్రభుత్వం రోడ్డున పడేసిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెప్రగతి పథకం కింద పల్లెల అభివృద్ధికి అహర్నిషలు కృషి చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లె ప్రగతికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా అభివృద్ధి పడకేసిందని పేర్కొన్నారు. మాజీ సర్పంచులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు పెండింగ్ నిధులు విడుదల చేయకపోవడంతో సోమవారం అలంపూర్ నియోజకవర్గంలోని మాజీ సర్పంచుల సంఘం నేతలను ఎక్కడిక్కడ ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయిజ, అలంపూర్, ఉండవెల్లి మండలాల్లోని మాజీ సర్పంచులను తెల్లవారు జామునే వారి గృహాలకు చేరుకొని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంఘం నేత హన్మంతురెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఏడాదిగా అడుగుతున్నా ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. శాంతియుతంగా నిరసనకు వెళ్తున్న తమను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ అసమర్థతే అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మాజీ సర్పంచులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

అయిజ : పోలీసుల అదుపులో ఉండవెల్లి మండల మాజీ సర్పంచులు

మానవపాడులో..

మానవపాడు, నవంబర్ 4 : మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వాప్తంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదల చేయాలని చలో హైదరాబాద్‌కు బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్న సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఆత్మలింగారెడ్డిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, నవంబర్ 4 : గ్రామాల అభివృద్ధికి సొంత డబ్బులు ఖర్చు చేసినా ఇప్పటికీ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయనందుకు నిరసనగా తాజా మాజీ సర్పంచుల చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాలకు సంబంధించిన మాజీ సర్పంచులు పలువురిని ముందస్తు అరెస్టులు చేశారు. తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

అయిజ : పోలీసుల అదుపులో హన్మంతురెడ్డి

మానవపాడు : ఆత్మలింగారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

పెబ్బేరు పోలీసులు అరెస్ట్ చేసిన మాజీ సర్పంచులు

అయిజ : పోలీసుల అదుపులో ఉట్కూర్, ర్యాలంపాడు మాజీ సర్పంచులు

గ్రామీణ క్రీడలకు పుట్టినిల్లు నడిగడ్డ

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, నవంబర్ 4 : రాష్ట్రంలోని గ్రామీణ క్రీడలకు నడిగడ్డ పుట్టినిల్లు అని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం ఉండవెల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్జీఎఫ్ 68వ జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఎస్జీఎఫ్ జోనల్‌స్థాయి క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గజేందర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ రవిప్రకాశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు కిశోర్, ఎస్జీఎఫ్ అధికారులు, పీడీలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి

- అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- పకడ్బందీగా కుటుంబ సర్వే : వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 4 : అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజావాణికి వచ్చే వినతులకు పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 40 దరఖాస్తులు వచ్చాయని, వాటికి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అనుమానాలను నివృత్తి చేసుకోవాలి..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకుగానూ ఎన్యుమరేటర్లు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ఎన్యుమరేటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో, మదనాపురం రైతువేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవాలన్నారు. సర్వే నమూనా ఫారాలు, అవసరమైన మెటీరియల్ అందరికీ ఇచ్చామన్నారు. ఈనెల 6 నుంచి ఎన్యుమరేటర్లు తమ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, 9 నుంచి సర్వే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపురం మండల ప్రత్యేకాధికారి మల్లికార్జున్, తాసీల్దార్ అబ్రహంలింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

మదనాపురం, నవంబర్ 4 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తకోట మండలం కానాయపల్లిలో పీఏసీసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మదనాపురం మార్కెట్ యార్డులో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని, సన్న రకమా లేదా దొడ్డు రకమా అనేది ఎలా తెలుసుకోవాలనే విషయాలపై కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రశ్నించారు. డిజిటల్ క్వాలిపర్ యాంత్రం ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధర క్వింటాకు రూ.2,300తోపాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, అధికారులు, రైతులు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

పాన్‌గల్, నవంబర్ 4 : ఆపదలో ఉన్న అభాగ్యులకు సీఎం సహాయనిధి వరంగా మారిందని మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని బండపల్లి, బుసిరెడ్డిపల్లి, జవాయిపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండపల్లికి చెందిన కొమారి నాగన్నకు రూ.9వేలు, జవాయిపల్లి నర్సింహకు రూ.41వేలు, బుసిరెడ్డిపల్లి సుజాతకు రూ.18వేలు మంజూరయ్యాయని తెలిపారు. నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌ప్రసాద్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేస్త్రీ నరసయ్య, ఆంజనేయు లు, వెంకటస్వామి, సీతమ్మ, రాజబాబు, రామకృష్ణ, కుమార్, లక్ష్మయ్య, నాగేశ్వర్, బాలకృష్ణయ్య, బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐదుగురు ఆన్‌లైన్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

అయిజ, నవంబర్ 4 : ఐదుగురు ఆన్‌లైన్ బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసిన ఘటన జరిగింది. ఎస్సై విజయ్ భాస్కర్ కథనం మేరకు పట్టణంలోని ఓ ఇంట్లో అయిజకు చెందిన కృష్ణ, సతీశ్‌కుమార్, నవదీప్, రాజోళికి చెందిన వెంకటేశ్, మాన్‌దొడ్డికి చెందిన కరీం ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారన్న విషయం స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిసింది. దీంతో ఎస్సీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో స్థానిక ఎస్సై విజయ్‌భాస్కర్, సిబ్బంది సంయుక్తంగా నిఘా ఉంచి ఐదుగురిని పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి రూ.1,04,860నగదు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

గట్టు, నవంబర్ 4 : మండలంలోని మాచర్ల జెడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి సింగపూర్‌లో ఉన్న పూర్వ విద్యార్థి సుధాకర్ మాలిపటేల్ రూ.1.50 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బలిగేరకు చెందిన సుధాకర్ 1992-93లో మాచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో టెన్త్ చదివాడు. పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న స్టేజీ రూపురేఖలు మార్చేందుకు ఇప్పటివరకు రెండు విడుతల్లో డబ్బులు అందించగా.. సోమవారం మూడో విడుత గా రూ.50వేలను ఉపాధ్యాయుడి ఖాతాలో జమచేసినట్లు సుధాకర్ తెలిపారు. ప్రస్తుతం స్టేజీ పనులు జరుగుతున్నాయి. సుధాకర్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై, వయస్సు: 25 ఆపై . సంప్ర॥ సెల్: 9393055164.

MBNR NT-331513

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

చర్యలు తీసుకోవాలి : వనపర్తి ఎస్పీ

వనపర్తిటౌన్ : రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ రావుల

వనపర్తి టౌన్/గద్వాల అర్బన్, నవంబర్ 4 : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివరాలను వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ 2వ ఎస్సై బాలయ్యను ఆరాతీశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లావ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఏ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారుల అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ సమావేశాలు, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. భూతగాదాల ఫిర్యాదులు 3, పరస్పర గొడవల ఫిర్యాదులు 2 మొత్తం 5 ఫిర్యాదులు అందాయని ఎస్పీ చెప్పారు.

మహిళల రక్షణే షీటీం లక్ష్యం

- గద్వాల ఎస్పీ శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, నవంబర్ 4 : మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల నుంచి వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీస్ షీటీంను సంప్రదించాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు సోమవారం పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ గత నెలలో జిల్లాలో షీటీం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. షీటీం ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి ఎంతో దోహదపడుతుందని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ ఉన్నారు.

ప్రజావాణికి 40 దరఖాస్తులు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, నవంబర్ 4 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సమస్యలతో వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మీ పరిధిలో పరిష్కారం కాని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తుండగా ఫిర్యాదులు చేయడానికి వచ్చిన వారు ధర్నాలో పాల్గొనడానికి వచ్చారనే అనుమానంతో వారిని లోపలికి పంపక పోవడంతో ఫిర్యాదుదారులు అక్కడ ఉన్న పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

- నేత్రాలను దానం చేసిన కుటుంబీకులు

సర్టిఫికెట్‌ను అందుకుంటున్న కుటుంబ సభ్యులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 4 : పాముకాటుకు గురై వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వెంకటాంపల్లిలో చోటు చేసుకున్నది. కుటుంబసభ్యుల కథనం మేరకు వెంకటాంపల్లికి చెందిన కొండా బాలయ్య (34) గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఇంట్లోని బయటి గదిలో నిద్రించాడు. మధ్య రాత్రి 2 గంటల సమయంలో కడుపునొప్పి వస్తుందని లేచి చూడగా కడప వద్ద పాము కనిపించింది. పామును చంపి విషయాన్ని తన భార్యకు చెప్పాడు. పాముకాటు వేసిందనే అనుమానంతో ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా వైద్యసిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు వచ్చి చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. మృతుడి భార్య కొండా కురుమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ తెలిపారు. ఇదిలా ఉండగా, కొండ బాలయ్య కండ్లను కుటుంబసభ్యులు ఎల్వీ ప్రసాద్ ఐ క్లినిక్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధు మాట్లాడుతూ మరణానంతరం మరొకరికి చూపునిచ్చే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. చనిపోయిన ఆరు గంటల్లోగా నేత్రదానం చేస్తే మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందన్నారు. ఎవరైనా కండ్లను దానం చేయాలనుకుంటే 9908806285 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. మాజీ సర్పంచ్ అరుణాసు రేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, రామాంజనేయులు, కేశవులు, రామస్వామి, మహేశ్, వెంకటస్వామి, రామకృష్ణ, మాసయ్య, యాదయ్య బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.

అంక్షలు ఎత్తివేయాలి

వనపర్తి టౌన్, నవంబర్ 4 : ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం విధించిన అంక్షలను ఎత్తివేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి కృష్ణయ్య ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. ఆర్టీసీ డిపో ఎదుట ఉద్యమ కార్యాచరణ పత్రాలను విడుద ల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్మికులకు ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మికుల కు భాగస్వామ్యం కల్పించి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకు లు ఖయ్యూం, స్వామి ఉన్నారు.

శ్మశానవాటికను ఏర్పాటు చేయాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 4 : మండలంలోని సర్వే నెంబర్ 83/1/3 ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని సోమవారం జీపీ అధికారి రవితేజరెడ్డి తాసీల్దార్ సుగుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింహాస్వామి గుట్ట సమీపంలో సర్వే నెంబర్ 83/1/ 3లో 4 ఎకరాలు శ్మశాన వాటికగా గుర్తించి ధర ణి పోర్టల్‌లో నమోదు చేశారన్నారు. గ్రామ పరిధిలోని 83/1/3లో ప్రతిపాదిత 4 ఎకరాల శ్మశాన వాటిక స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పా టు చేస్తే గ్రామ ప్రజల అత్యవసరమైన సమస్య కు పరిష్కారం లభించినట్లవుతుందని తాసీల్దార్‌కు విన్నవించారు.

బిల్లులు చెల్లించాలి

వనపర్తిటౌన్, నవంబర్ 4 : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని తపస్ సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తపస్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ఉన్నారు.

తుంగభద్రకు నదీహారతి

అయిజ, నవంబర్ 4 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని ఐదో శక్తిపీఠమైన జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ సమీపంలోని తుంగభద్రకు వేద పండితులు నదీహారతి సమర్పించారు. సోమవారం రాత్రి పుష్కరఘాట్‌ను రంగురంగుల పుష్పాలతో అలంకరించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ నదీహారతి ఇచ్చారు. కార్యక్రమంలో ఈవో పురేందర్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

గద్వాల అర్బన్/రూరల్, నవంబర్ 4 : కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా న్యాయమూర్తి గంటా కవితాదేవి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. వసతులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు వస్తాయని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజు, చీఫ్ లీగల్ కౌన్సిలర్ రాజేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మదనాపురం : అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మదనాపురం/పెద్దమందడి, నవంబర్ 4 : రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మదనాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం మద్దిలేటి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గతనెల 29వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి జిల్లా అండర్-17 బాలబాలికల పోటీలు నిర్వహించగా.. సోమవారం ఎంపిక చేశారన్నారు. బాలుర విభాగంలో బి.శివశంకర్ (9వ తరగతి), బాలికల విభాగంలో బి.వైశాలి (8వ తరగతి) ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కు సెలక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు పూర్వ విద్యార్థి అశోక్‌గౌడ్ (న్యాయవాది) షూస్, హాకీ స్టిక్స్ అందజేశారు. అలాగే ఈనెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీల్లో పెద్దమందడి విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శాంతన్న, ఫిజికల్ డైరెక్టర్ మన్నెంయాదవ్ తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో పెద్దమందడి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రవళిక, సోనీ, బాలుర విభాగంలో సోమేశ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థి సోమేశ్ ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటాడని, ప్రవళిక, సోనీలు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

సత్తా చాటిన విద్యార్థులు

ధరూరు, నవంబర్ 4 : క్రీడలతోపాటు కళలో కూడా దయానంద్ ఆంగ్లో వేదిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాట్టారు. మండలంలోని రేవులపల్లి జెన్‌కో పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో ఈనెల 1, 2వ తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో పాల్గొని, 32 జిల్లాల విద్యార్థులతో పోటీపడి, రాష్ట్ర స్థాయి కన్సోలేషన్ బహుమతి గెలుపొందారు. అలాగే ఈనెల 2న జిల్లా కేంద